


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 18 | గురువారం 6 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 18 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 THURSDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00



## ఢిల్లీలో హెూరాహెూరీ పోరు

### ఆ పార్టీకే ఎడ్జ్-తేల్చేసిన ఎగ్జిట్ పోల్స్..

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై ఇవాళ సాయంత్రం నుంచి ప్రకటిస్తున్న ఎగ్జిట్ పోల్స్ దాదాపు ఒకే విధమైన అభిప్రాయాన్ని వెల్లడించాయి. ఢిల్లీ ఎన్నికల్లో అధికార ఆప్, విపక్ష బీజేపీ మధ్య హెూరాహెూరీ పోరు సాగినట్లు మెజార్టీ ఎగ్జిట్ పోల్ సంస్థలు అంచనా వేశాయి. అలాగే ఇంత గట్టి పోటీలో ఓటర్లు ఎవరికి ఎడ్జ్ ఇచ్చారన్న అంశంపైనా దాదాపు మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ఒకే విధమైన అభిప్రాయాన్ని పంచుకున్నాయి.ఢిల్లీ ఎన్నికలపై ఇవాళ వెలువడిన మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీజేపీకి ఆధిక్యాన్ని కట్టబెట్టాయి. అధికార ఆప్ కు రెండో స్థానం మాత్రమే ఇచ్చాయి. అయితే మరికొన్ని పోల్స్ మాత్రం ఆప్ మళ్లీ గెలిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. కాంగ్రెస్ విషయంలో మాత్రం అయితే గరిష్టంగా సున్నా నుంచి 3 సీట్లు లభిస్తాయని దాదాపుగా అన్ని సంస్థలు తేల్చిచెప్పేశాయి. దీంతో ఢిల్లీ ఎన్నికల్లో అసలు పోరు బీజేపీ, ఆప్ మధ్యే జరిగిందని తెలుస్తోంది.ఇవాళ వెలువడిన ఎగ్జిట్ పోల్స్ చూసుకుంటే మ్యాట్రిజ్ బీజేపీకి 35-40, ఆప్ కు 32-37 సీట్లు, కాంగ్రెస్ కు 0-1 సీట్లు ఇచ్చింది. అలాగే పీపుల్స్ పల్స్ బీజేపీకి 51-60 సీట్లు, ఆప్ కు 10-19 సీట్లు ఇచ్చింది. పీమార్క్ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39-49 సీట్లు, ఆప్ కు 21-31 సీట్లు, కాంగ్రెస్ కు 0-1 సీట్లు ఇచ్చింది. అలాగే జేవీసీ తమ పోల్ లో బీజేపీకి 39-45 సీట్లు ఇవ్వగా.. ఆప్ కు 22-31, కాంగ్రెస్ కు 0-2 సీట్లు ఇచ్చింది.పీపుల్స్ ఇన్ సైట్ బీజేపీకి 40-44 సీట్లు, ఆప్ కు 25-29 సీట్లు, కాంగ్రెస్ కు ఒక్క సీటు ఇచ్చింది. చాణక్య స్ట్రాటజీస్ బీజేపీకి 39-44 సీట్లు, ఆప్ కు 25-28 సీట్లు, కాంగ్రెస్ కు 2-3 సీట్లు ఇచ్చింది. పోల్ డైరీ బీజేపీకి 42-50 సీట్లు, ఆప్ కు 18-25 సీట్లు, కాంగ్రెస్ కు 0-2 సీట్లు ఇచ్చింది. డీవీ రీసెర్చ్ బీజేపీకి 36-44 సీట్లు, ఆప్ కు 26-34 సీట్లు ఇచ్చింది. వీప్రెసైడ్ తమ సర్వేలో ఆప్ కు 46-52 సీట్లు, బీజేపీకి 18-23 సీట్లు, కాంగ్రెస్ కు 0-1 సీట్లు ఇచ్చింది. జీనియా తమ సర్వేలో ఆప్ కు 33-38 సీట్లు, బీజేపీకి 31-36 సీట్లు ఇచ్చింది.ప్రాంతీయ సంస్థల సర్వేల్ని చూస్తే కేకే సర్వే ఎగ్జిట్ పోల్ ప్రకారం 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఈసారి 44 సీట్లు సాధించబోతున్నట్లు అంచనా వేశారు. అలాగే విపక్ష బీజేపీకి మాత్రం 26 సీట్లకు పరిమితం అవుతుందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కడం లేదని తేల్చేశారు. హైదరాబాద్ కు చెందిన మరో సంస్థ ఆబ్జల్యూట్ పాలిటిక్ మాత్రం ఢిల్లీ ఎన్నికల్లో అసెంబ్లీలోని 70 సీట్లలో బీజేపీకి ఏకంగా 43-52 సీట్లు దగ్గబోతున్నట్లు తెలిపింది. అధికార ఆప్ కు కేవలం 15-27 సీట్లు మాత్రమే లభించబోతున్నట్లు ఎగ్జిట్ పోల్ తేల్చింది. అటు కాంగ్రెస్ కు 0-2 సీట్లు దక్కవచ్చని తెలిపింది.

## కేబినెట్ భేటీకి పవన్ గైర్హాజరు ?

### జనసేన కీలక ప్రకటన..



అమరావతి: ఏపీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రేపు జరిగే ఏపీ కేబినెట్ భేటీకి హాజరయ్యే అవకాశాలు కనిపించడం లేదు. రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో జరిగే కేబినెట్ భేటీకి పవన్ కళ్యాణ్ రాకపోవచ్చని జనసేన పార్టీ కొద్దిసేపటి క్రితం ప్రకటన విడుదల చేసింది. దీనికి గల కారణాలను కూడా ఆ ప్రకటనలో జనసేన నేతలు వెల్లడించారు. దీంతో రేపటి కేబినెట్ భేటీ తొలిసారి పవన్ లేకుండానే జరిగే అవకాశముంది.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు. జ్వరంతో పాటు స్పాండిలైటిస్ సమస్య కూడా ఆయన్ను బాధిస్తోంది. దీంతో డాక్టర్ల సూచన మేరకు విశ్రాంతి తీసుకొంటున్నారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. అలాగే ఆరోగ్య సమస్యల కారణంగా రేపు జరిగే కేబినెట్ భేటీకి కూడా పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోవచ్చని ప్రకటించింది. దీంతో పవన్ కేబినెట్ కు హాజరు కావడం కష్టమని తెలుస్తోంది.ఈ మధ్య ఆరోగ్య కారణాలతో పవన్ తరచుగా అధికారిక కార్యక్రమాలకు దూరమవుతున్నారు. కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కు డాక్టర్లు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. దీంతో సమీక్షలకు కూడా దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి కూడా హాజరుకాకుండా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేబినెట్ భేటీకి వెళ్తే కనీసం మూడు, నాలుగు గంటలు అయినా సమావేశంలో కూర్చోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం జ్వరంతో బాధపడుతున్న పవన్ అంత సమయం కేబినెట్ భేటీలో కూర్చొనే పరిస్థితి లేకపోవడంతో డాక్టర్ల సూచన మేరకు గైర్హాజరు అవుతున్నట్లు సమాచారం.

## వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి: ముఖ్యమంత్రి వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్ బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్‌బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వ పరంగా అమీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

## జగన్ 2.0 ప్రోగ్రామ్ 0.5 గా మారిపోతుందేమో: జగన్ కు సోమిరెడ్డి కౌంటర్



అమరావతి: జగన్ 2.0ని చూస్తారంటూ వైసీపీ అధినేత చేసిన వ్యాఖ్యలపై కూటమి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. 30 ఏళ్లు తాను సీఎంగా ఉంటానని ఆయన అన్నారు. వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్న వారిని వదిలిపెట్టబోనని హెచ్చరిం చారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... జగన్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "జగన్ లండన్ నుంచి దిగినట్టున్నాడు. 2.0 ప్రోగ్రామ్ అంట. బహుశా అది 0.5గా మారిపోతుందేమోనని డౌట్ వస్తా ఉంది. 2.0 వైసీపీకి లాస్ట్ వర్షన్. కూటమి ప్రభుత్వం వచ్చింది. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు వస్తున్నారు. తల్లి, చెల్లిని కూడా దూరం చేసుకున్నోడివి. నీవు మా సంగతి చూస్తావా? ముందు నీ సంగతి చూసుకో. నీ పార్టీ క్లోజ్ కాకుండా చూసుకో. ఆ తర్వాత మా సంగతి చూద్దువుకాని. నిన్ను ఎవరు నమ్మేది? ....నీతో పాటు 16 నెలలు జైల్లో ఉన్న ఏ2 కూడా నిన్ను వదిలేశాడు. ఈ బెదిరింపులు పక్కన పెట్టు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## రహదారులపై ప్రమాదాల నివారణ అవగాహనతోనే సాధ్యం: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

### ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వారు తప్పనిసరి.:ఎస్పీ తుషార్ డూడి





రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 05: జాతీయ రహదారి మాసోత్సవాల్లో భాగంగా బాపట్ల పట్టణంలో బుధవారం అవగాహన ర్యాలీ జరిగింది. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు సాగిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి అగ్రభాగాన నిలవడంతో ప్రత్యేకత సంతరించుకుంది. హెల్మెట్ ధారణ-ప్రాణానికి రక్షణ, అతివేగం-పొంచి ఉన్న ప్రమాదం అంటూ పోలీసులు, డ్రైవర్లు ప్లకార్డులు చేతబూని నినదించారు. రవాణా శాఖ సిబ్బంది, పోలీసులు, డ్రైవర్లు కలసి మానవహారం నిర్వహించారు. అనంతరం డ్రైవర్లతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. వాహనాలు నడిపే వారంతా రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ చెప్పారు. రహదారిపై వెళ్లేటప్పుడు మీ భద్రతతో పాటు ఎదుటివారి భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. మీ వాహనాలను నడపడానికి ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు ఇవ్వరాదన్నారు. గంజాయి, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అతివేగ ప్రయాణం ప్రమాదకర మన్నారు. చట్టాలపై అవగాహన ఉండా లన్నారు. ద్విచక్ర వాహనమైతే హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణమైతే సీటు బెల్టు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర



వాహనాలు నడిపే యువత జాగ్రత్తలు పాటించా లన్నారు. డ్రైవర్లు వాహనాలు నడిపే సమయ ంలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. రాత్రివే ళల్లో వాహనాలు నడిపేవారు తగిన విశ్రాం తి తీసుకోవాల న్నారు. ప్రమాదక రమైన మలుపుల వద్ద రహదారులపై హెచ్చరిక బోర్డులు గమనించి ప్రయాణించాలన్నారు. ప్రమాదాలు నివారించడానికే ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రమాదాలు నివారించడానికి రహదారి భద్రత నియమాలను పోలీసులు నిత్యం అమలు చేస్తూనే ఉన్నారని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. రహదారులపై అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ఆ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు నష్టపోతున్నాయనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. బాధిత కుటుంబాలకు జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరన్నారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పించడానికే ప్రతి ఏటా రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తుంటామన్నారు. రహదారి భద్రత నియమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని ఆయన కోరారు. చిన్న హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రమాదాలలో ప్రాణాలను కాపాడతాయని, కుటుంబమంతా రోడ్డున పడకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల ఆర్డీఓ పిగ్లోరియా, మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి, ఎంవీఐలు, పోలీస్ అధికారులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.





రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎన్నికల ప్రవర్తన నియమావళి పగడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 05: ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం లోని సమావేశం హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై తీసుకో వాల్సిన చర్యల గురించి నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్లలో ఎమ్మెల్సీ ఎన్నికలు 12 మండలాల్లో జరుగుతాయని ఆయన చెప్పారు. ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన



నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాకు సంబంధించి 12 మండలాల్లో ఫిబ్రవరి 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతా యని అని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పరిధిలోని 12 మండలాల్లో మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లోఉంటుంద ని ఆయన తెలియ జేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పగడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేటా యించిన నోడల్ ఆఫీసర్లు వారికి అప్పజెప్పిన బాధ్యతలను పారదర్శ కంగా అమలు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 12 మండలా లలో 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు 24వేల 440 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కును వినియో గించుకోనున్నారని ఆయన చెప్పారు. వీరిలో పురుషులు 15వేల 292 మంది, మహిళలు 9వేల150 మంది థర్డ్ జెండర్ ఐదుగురు ఉన్నారని ఆయన తెలియ జేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవెన్యూ డివిజనల్ అధికారు లనుఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్, జిల్లా అదనపు ఎస్.పి విటలేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పై. వెంకటేశ్వరరావు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిబ్రవరి 10వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు నులిపురుగుల మందులను పంపిణీ చేయాలి:జిల్లా కలెక్టర్ వెంకట మురళి




రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 05: పత్రికా ప్రకటన తేదీ బ్ 5.2.25 బాపట్ల, జిల్లాలో 0 నుండి 18 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల%శీ%దరికి ఆల్బ్%శీ%డ జోల్ టాబ్లెట్లను తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం హాల్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చేపట్టవలసిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారు లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు నులిపురుగుల మందులను పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని అంగన్ వాడి కేంద్రాల్లో ,ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల10వ తేదీన విద్యార్థులు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు దాటిన వెంటనే మాజీ సైనికులకు కేటాయించిన భూములకు ఎన్ ఓ సి లు జారీ చేసి ఆదుకోవాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 05: పది సంవత్సరాలు దాటిన మాజీ సైనికు లకు కేటాయించిన భూములకు వెంటనే ఎన్ ఓ సి లు జారీ చేసి ఆదుకోవాలని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు బుదవారం స్థానిక మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయములో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్బంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో మాజీ సైనికులకు కేటాయించిన భూములకు పది సంవత్సరాలు దాటితే ఎన్ ఓ సి ఇవ్వాలని స్పష్టమైన ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్ని జిల్లాలలో అధికారులు వాటిని పాటిం చకుండా, మాజీ సైనికులను మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులను ఇబ్బందు లకు గురి చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాలో ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. మాజీ సైనికులకు కేటాయించిన భూములకు సమయానుకూలంగా ఎన్ ఓ సి




పట్టాలు ఇవ్వనందున భూ కబ్జా దారులు ఆక్రమించుకొని మాజీ సైనికులను బెదిరించే కేసులు కూడా తమ దృష్టికి వస్తున్నట్లు తెలియ జేశారు. ప్రస్తుతం మాజీ సైనికులకు సంబంధిం చిన భూములపై వందల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. చరిత్రను తిరగరాసే విధంగా మొదటి సారి మాజీ సైనికులకు న్యాయం చేసే విధంగా మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ లు వెంటనే స్పందించి మాజీ సైనికులకు కేటాయించిన భూము లకు ఎన్ ఓ సి పట్టాలులు ఇప్పించ వలసినదిగా రాష్ట్ర మాజీ సైనికుల తరఫున కోరుతున్నట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ద్వారా పటిష్ఠ మైన రాష్ట్ర కమిటీ ఏర్పడిన తరువాత మాజీ సైనికులకు సంబంధించిన ఇలాంటి క్లిష్టమైన సమస్యలను మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలియ జేశారు. ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు మాజీ సైనికులకు కేటాయించిన భూముల విషయంలో సరైన న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమములో పుట్టా ఆది శేష రెడ్డి, సుంకర శేషగిరి రావు, షేక్ అల్లావుద్దీన్, తోట దుర్గా రావులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల డిపో నుండి కొత్త రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలి: వేగేశన నరేంద్రవర్మ



రాయల్ జర్నలిజం (బాపట్ల ) పిబ్రవరి 05 : బాపట్ల డిపో పరిధిలో కొత్త రూట్లలో బస్సుల ఏర్పాటుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సచివాలయంలో మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. 2022వ సంవత్సరం లో కొత్తగా ఏర్పాటైన బాపట్ల జిల్లాకు బాపట్ల జిల్లా కేంద్రంగా మారిందని, అయితే ప్రజల నుంచి డిమాండ్ పెరిగినప్పటికీ జిల్లా హెడ్ క్వార్టర్స్ అంటే బాపట్ల నుంచి స్టేట్ హెడ్ క్వార్టర్స్, ఇతర ముఖ్య ప్రాంతాలకు బస్సుల ఫ్రీక్వెన్సీ, సర్వీసుల ఫ్రీక్వెన్సీని ఇంతవరకు పెంచలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు కల్పించాలని మంత్రి ని ఎమ్మెల్యే కోరారు. రవాణా శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రంగ రంగ వైభవంగా సాగిన

## శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి రధ యాత్ర ,,

### ఆగిరపల్లి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యత నాది



**ఆగిరపల్లి:**(రాయల్ జర్నలిజం ఫిబ్రవరి 5 ఆగిరపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి రధ యాత్రమొదటిగా ఆగిరపల్లి పెదకటాయం సెంటర్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చిన తదనంతరం రధ యాత్రను ప్రారంభించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి .ఈ యాత్ర పెద కటాయం సెంటర్ నుండి స్టేటుబ్యాంక్ వీధి చిన కటాయం మీదగా 4 మాడ వీధుల్లో గ్రామ పురవీధుల్లో సాగిన యాత్రకు పెద్ద ఎత్తున భక్తుల మొక్కులు తీర్చుకొంటూ స్వామికి పూజలు టెంకాయలు సమర్పిస్తూ భక్తులు తమ భక్తిని చాటారు, గ్రామ ప్రముఖ వీధులగుండా సాగి చివరిగా బస్ స్టాండ్ సెంటర్లో గల రధ శాలకు చేరుకంది ఉదయం 8 గంటలనుండి చివరి వరకు నిర్విరామముగా రథాన్ని లాగి భక్తులకు ఉత్సాహాహాన్ని నింపిన మంత్రి మాట్లాడుతూస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి.మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రధ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా అందరి సహకారంతో జరిగాయన్నారు, స్వామి వారి రధ యాత్ర ఉత్సవాలకు ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం మంత్రి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సు లతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయు రారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవిం చాలని స్వామి వారికి ప్రార్థించా నన్నారు, ఆగిరపల్లి గ్రామాన్ని స్మార్ట్ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అన్నారు,వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఫుట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామ న్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గతంలో 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు, ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు, చిన్నారులు, అధికారులు, తహాశీల్దార్, దేవాలయ కార్యదర్శి, నాయకులు ,తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# ఈసారి జగన్ 2.0 గ్యారంటీ



అమరావతి: ఏపీలో అధికారం కోల్పోయాక వరుస ఎదురుదెబ్బలు తింటున్న నేపథ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ క్యాడర్ లో జోష్ నింపేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా విజయవాడ నగరానికి చెందిన కార్పోరేటర్లు, ఇతర నేతలతో భేటీ అయిన జగన్.. కీలక వ్యాఖ్యలు చేసారు. ఇకపై జగన్ 2.0ను చూస్తారంటూ వారికి హామీ ఇచ్చారు. తాజాగా విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన జగన్ .. పార్టీ నేతల్లో స్తబ్దతను తొలగించే ప్రయత్నం చేశారు.తాడేపల్లి నివాసంలో విజయవాడకు చెందిన కార్పోరేటర్లు, పార్టీ ఇన్ చార్జ్ లతో భేటీ అయిన వైఎస్ జగన్ రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలపై స్పంది ంచారు. చంద్రబాబు మిమల్ని పెడుతున్న బాధల్ని, కష్టాల్ని చూశానని, ఇబ్బందులు పెట్టిన వారిని ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబడతా అంటూ జగన్ హెచ్చరికలు చేశారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు వేస్తానని తెలిపారు.మరోవైపు ఈసారి జగన్ 2.0ని చూడబోతున్నారని మాజీ సీఎం వెల్లడించారు. ఈ 2.0 వేరేగా ఉంటుందన్నారు. కార్యకర్తల కోసం జగన్ ఎలా పనిచేస్తాడో చూపిస్తానన్నారు. తొలి విడతలో ప్రజల కోసం తాపత్రయం పడ్డానని, వారికి మంచి చేసే విషయంలో కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయానని జగన్ అంగీకరిం చారు. ఈసారి మాత్రం అలా ఉండదని నేతలకు జగన్ హామీ ఇచ్చారు. గతంలో ఎన్నికల్లో ఇచ్చిన 99 శాతం హామీలు అమలు చేశామని, కోవిడ్ ప్రభావం పడినా దాన్ని ఎదుర్కొని క్యాలెండర్ ఇచ్చి మరీ సంక్షేమ పథకాలు అందించామని గుర్తుచేశారు. వైసీపీ మాత్రమే గతంలో అన్ని కార్పోరేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్ని క్లీన్ స్వీప్ చేయగలిగిందన్నారు.ఇప్పుడు ఎన్నికలు పూర్తయి 9 నెలలవుతోందని, ఓడినా ప్రజల దగ్గరకు తలెత్తుకుని వెళ్లే పరిస్థితి వైసీపీకి ఉందని జగన్ తెలిపారు. వాళ్ల చిరునవ్వుల మధ్య నిలబడి సమస్యలు వినగలుగుతామన్నారు. వాళ్లతో మమే కం కాగలుగుతామన్నారు. దీనికి కారణం వారిని తాము ఎప్పుడూ మోసం చేయలేదన్నారు. వాళ్లకు ఏరోజూ అబద్దాలు చెప్పలేదన్నారు. కానీ కూటమి నాయకులకు ఆ పరిస్థితి లేదన్నారు. దానికి కారణం ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా పక్కనబెట్టేయడమే అన్నారు.

# All drivers must follow road safety rules: District Collector J Venkata Murali

## Those riding two-wheelers must wear helmets: Sp Tushar Dudi



Royal journalism (Bapatla): District Collector J Venkata Murali said that prevention of accidents on roads is possible only with awareness. An awareness rally was held in Bapatla town on Wednesday as part of the National Highway Month celebrations. The District Collector attended the program organized by the District Transport Department as the chief guest and inaugurated the rally by waving the flag. The rally, which lasted from the Municipal High School to the old bus stand intersection, became special as District Collector J Venkata Murali and SP Tushar Dudi stood at the top. Police and drivers held placards and shouted slogans like wearing helmets-protecting lives, speeding-imminent danger. Transport Department staff, police and drivers formed a human chain together. Later, the District Collector made the drivers take a pledge. The Collector said that all drivers must follow the road safety rules. He suggested that while driving on the road, you should keep in mind the safety of others as well as your own safety.



Driving without a license is a crime. He said that under no circumstances should minors be allowed to drive your vehicles. He said that driving under the influence of marijuana or alcohol should not be allowed. He said that speeding is dangerous. He said that there should be awareness of the laws. He said that if you are riding a two-wheeler, you should wear a helmet, and if you are traveling by car, you should wear a seat belt. He said that young people who drive two-wheelers should be especially careful. He said that drivers should not be distracted while driving. He said that drivers should take adequate rest at night. They should observe the warning boards on the roads at dangerous turns and travel. He said that these programs are being organized to create awareness among the people to prevent accidents. SP Tushar Dudi said that the police are constantly implementing road safety rules to prevent accidents. He said that they have identified areas where there are a lot of accidents on the roads as black spots and paid special attention. He said that CCTV cameras are being installed in those areas. He said that people should realize that many families are losing money due to road accidents. He said that no one can compensate for the loss caused to the affected families. He



said that road safety week is organized every year to create more awareness among the people. He asked the voluntary organizations to cooperate in spreading the road safety rules among the people. He said that small helmets and seat belts save lives in accidents and prevent the whole family from falling on the road. District Additional SP Vithaleshwar, Transport Department Officer Parandham Reddy, Medical Health Department Officer Dr.Vijayamma, Bapatla RDO P.Gloria, Municipal Commissioner Mr.Raghunath Reddy, MVIs, police officers, drivers, and others participated in this program.

# Buses should be arranged on new routes from Bapatla depot: Vegeshana Narendra Varma



Royal Journalism (Bapatla) February 05: Bapatla constituency MLA Mr.Vegeshana NarendraVarmaRaju met Transport Minister Mr.Ramprasad Reddy in the Minister's Chamber at the Secretariat and handed over a petition to him to work on arranging buses on new routes within the Bapatla depot. He said that Bapatla became the district headquarters of the newly formed Bapatla district in the year 2022, but despite the increased demand from the people, the frequency and frequency of buses from the district headquarters, i.e. from Bapatla to the state headquarters and other important areas, has not been increased so far. The MLA urged the minister to provide better transport services to the people with special attention from the coalition government. The Transport Minister said that he would respond positively and take steps to resolve the problem.

# మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ కే

అనపర్తి(:ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీఎన్నికలలో ప్రథమ ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థిగాఉన్న పేరబత్తుల రాజశేఖర్ కి వచ్చేలా ప్రతి కార్యకర్తపనిచేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపేర్కొన్నారు. అనపర్తి మండలం రామవరం గ్రామంలోఎమ్మెల్యే స్వగృహం నందు ఎన్నికల సన్నాహక సమావేశంజరిగింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీఎన్నికలఅనపర్తి నియోజకవర్గపరిశీలకులు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిచింతల రామకృష్ణ,అనపర్తి నియోజకవర్గం టిడిపిపరిశీలకులు మోకా ఆనంద్ సాగర్ లనునియమిం చారన్నారు. రాబోయే పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిపేరాబత్తుల రాజశేఖర్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసిఅఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యతమనందరిపై ఉందన్నారు. అలాగే రాబోయే ఎమ్మెల్సీఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సమయాత్తంగా ఉండాలని, అదేవిధంగా గ్రామాలలో ప్రతి ఒక్క పట్టుభద్రుడిని కలసిమొదటి ప్రాధాన్యత ఓటు ఉభయ గోదావరి జిల్లాలపట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తులరాజశేఖర్ కి వేయించి అఖండ మెజారిటీతోగెలిపించే విధంగా దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏనాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# Authorities should take steps to strictly implement the election code of conduct

Royal journalism (Bapatla): District Collector Mr. J.Venkata Murali has instructed the nodal officers to take steps to ensure smooth conduct of the MLC elections. On Wednesday, the District Collector held a review meeting with the nodal officers regarding the steps to be taken for the conduct of the MLC elections in the meeting hall of the local collectorate premises. Speaking on the occasion, the District Collector said that the MLC elections will be held in 12 mandals in Bapatla of the joint Guntur district. He said that the Election Commission had issued a notification for the MLC elections on February 3rd. He said that the MLC elections will be held in 12 mandals related to Bapatla district on February 27th. He informed that the model code of conduct for the elections will be implemented in 12 mandals under Bapatla of the joint



Guntur district till March 8th. He said that the officials should take steps to strictly implement the model code of conduct for the elections. He said that the nodal officers assigned to conduct the MLC elections should implement the responsibilities assigned to them transparently. He said that 28 polling stations have been set up in the 12 mandals where the MLC elections will be held in Bapatla district. He said that 24,440 graduates will exercise their right to vote in the MLC elections in the district. He informed that 15,292 of them are men, 9,150 are women and five are third gender. He ordered the Revenue Divisional Officers to provide basic facilities to the voters at the polling stations without any difficulties. District Revenue Officer G Gangadhar Goud, District Additional SP Vithales hwar, Chief Planning Officer Srinivasa Rao, DR DA Project Director Padmaja, DWA MA Project Director Vijayalak shmi, District Panchayat Officer Prabhakar, District Social Welfare Officer Raj Dibora, District Agricu lture Officer Ramakrishna, Housing Department Project Director Y. Venkateswara Rao, Bapatla Revenue Divisional Officer Gloria, Repalle Revenue Divisional Officer Ramalak shmi and others participated in this meeting.

# Deworming medicines should be distributed to children in all Anganwadi centers and schools on February 10th




Royal journalism (Bapatla): District Collector Mr J.Venkata Murali has ordered the officials to make Alboda Zol tablets mandatory for all children between the ages of 0 and 18 years in the district. On Wednesday, the District Collector held a review meeting with the District Medical and Health Department officials on the steps to be taken on the occasion of National Deworming Day in the meeting hall of the local collectorate. Speaking on the occasion, the District Collector said that deworming medicines should be distributed to children in all Anganwadi centers and schools on the occasion of National Deworming Day on the 10th of this month. He said that teachers should take steps so that students attend all Anganwadi centers and government schools in the district on the 10th of this month. District Revenue Officer G. Gangadhar Goud, Chief Planning Officer Srinivasa Rao, District Medical and Health Officer Dr. Vijayamma and others participated in the meeting.

# ఏపీ మంత్రి సింప్లిసిటీ.. రైల్వే స్టేషన్‌లో సాధారణ ప్రయాణికుడిలా



అమరావతి : ఏపీ మంత్రి సింప్లిసిటీతో మరోసారి హైలైట్ అయ్యారు.. సామాన్యుడిలా రైల్లో ప్రయాణించారు. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు నిత్యం ప్రజల్లో ఉంటారనే పేరు ఉంది. ఈ క్రమంలో ఆయన చిత్తూరు జిల్లా కుప్పానికి రైల్లో వెళ్లారు.. అక్కడ ఓ వివాహ రిసెన్షన్‌కు హాజరై.. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో కూడా రైల్లోనే కుప్పం నుంచి రాజమహేంద్రవరం వెళ్లారు. ఈ ఫోటోలను ట్వీట్ చేశారు.సాధారణంగా మంత్రి అంటే కాన్వాయ్, చుట్టూ సెక్యూరిటీతో హడావిడిగా కనిపిస్తుంది. కానీ ఆంధ్రప్రదేశ్ మంత్రి మాత్రం అలాకాదు.. హడావిడికి దూరంగా చాలా సింప్లిసిటీతో కనిపిస్తుంటారు. ఎప్పుడూ జనంలోనే తిరుగుతూ ఉంటారు.. ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్స్ ఫోలోయింగ్ ఉంది. ఆయనెవరో కాదు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు. ఆయన సాదాసీదాగా కనిపిస్తుంటారు.. వీలైనంత వరకు ప్రజల్లోనే ఉంటారు. అలాగే విజయవాడ వరదల సమయంలో కూడా బుడమేరకు గండి పూడ్చే పనుల్ని ఆయనే దగ్గరుండి స్వయంగా పర్యవేక్షించారు.. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటూ సహచర మంత్రుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. అయితే తాజాగా మంత్రి నిమ్మల రామానా యుడు తన సింప్లిసిటీతో మరోసారి హైలైట్ అయ్యారు.మంత్రి నిమ్మల రామానాయుడు ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రైల్లో ప్రయాణించారు. 'చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన ఓ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని తిరిగి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరగబోయే పట్టభద్రుల మీాజ ఎన్నికల అవగాహన కార్యక్రమం లో పాల్గొనేందుకు వెళ్లేందుకు రైల్వే స్టేషన్ కి వచ్చాను. అక్కడ ట్రైన్ వచ్చేవరకు కొద్దిసేపు ప్లాట్ ఫారం పై ఓ చిన్నపాటి బల్ల పై కూర్చొని ప్రజా సమస్యలపైనే అధికారులతో మాట్లాడడం జరిగింది. అనంతరం ట్రైన్ భోగిలో కూర్చుని పనిలో లీనమయ్యాను. ఇలా నాకెంతో సంతృప్తిని ఇస్తుంది' అంటూ ట్వీట్ చేశారు.అంతకుముందు మంత్రి రామానాయుడు చిత్తూరు జిల్లా కుప్పానికి రైల్లో వెళ్లారు. అక్కడ స్థానిక బీసీఎన్ కళ్యాణ మండపంలో బీఎంకే రవి చంద్రబాబు, ఆర్ లీలావతి కుమార్తె బీఆర్ నైషి, ఎం మహాతేజ్‌ల వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చిత్తూరు జిల్లా కుప్పంలో విడదీయని అనుబంధం కనిపించింది మరో అంటూ ట్వీట్ చేశారు. ' అక్కడ జరిగిన బిఎంకె రవిచంద్ర, లీలావతి దంపతుల కుమార్తె రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ట్రైన్ లో వెళ్ళినప్పుడు రైల్వే స్టేషన్ లో దిగినప్పటి నుంచి మళ్ళీ తిరిగి ప్రయాణం అయ్యేవరకు తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు పార్టీ శ్రేణులు అడుగడుగునా అభిమానాన్ని చాటారు. గతంలో కుప్పంలో జరిగిన ఎన్నికల సమయంలో చంద్రబాబు ఆదేశాలతో పార్టీ అభ్యర్థుల విజయానికి అక్కడే కొన్ని రోజులు గడిపి కృషి చేశాను .ఆ సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలిగాను. పార్టీ కార్యక్రమాలు కాకుండా వ్యక్తిగతంగాను వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నాను. దీంతో మా మధ్య విడదీయుని అనుబంధం ఏర్పడింది. ఆనాడు అనుబంధం ఏర్పడిన ప్రతి ఒక్కరు కలిసి సత్కారాలు, అభినందనలతో ముంచెత్తారు. వారి చూపిన అభిమానం ఎన్నటికీ మరువలేను' అంటూ ట్వీట్ చేశారు.

# కొడుకుపై న్యాయపోరాటంలో తల్లి గెలుపు.. హైకోర్టు కీలక తీర్పు, కొడుకులకు గుణపాఠం




అమరావతి : కొడుకుపై న్యాయ పోరాటంలో తల్లి గెలిచింది.. హైకోర్టు తీర్పుతో ఆమెకు న్యాయం దక్కింది. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల్ని పట్టించుకోని పిల్లలకు ఇది ఒక గుణపాఠంగా మారింది. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన లక్ష్మీబాయి కొడుకుపై హైకోర్టును ఆశ్రయించారు. తన తల్లిని తనకు అప్పగించాలని కోరారు.. విచారణ జరిపిన కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఆ ఇంటి నుంచి కుమారుడ్ని బయటకు పంపించి తల్లికి అప్పగించారు.వృద్ధాప్యంలో తల్లిదండ్రుల్ని పట్టించుకోని కొడుకులకు ఈ తీర్పు ఒక గుణపాఠం. నవమాసాలు కనిపెంచిన కొడుకు పట్టించుకోకపోవడంతో.. కోర్టుకు వెళ్లి మరీ న్యాయపోరాటం చేసి గెలిచిన ఓ తల్లి కథ ఇది. ప్రకాశం జిల్లా దర్శిలోని అద్దంకి రోడ్డు ఎస్టీ కాలనీలో వాంకడవత్ లక్ష్మీబాయి, వెంకటేశ్వర నాయక్ దంపతులకు.. 1990లో ప్రభుత్వం కేటాయించిన స్థలం, నిధులతో ఇల్లు నిర్మించుకున్నారు. ఈ దంపతుల పెద్ద కుమారుడు శ్రీనివాసనాయక్ ఉపాధ్యాయుడు కాగా.. మరో చోట నివాసం ఉంటున్నారు. చిన్న కుమారుడు హనుమంతునాయక్ ఆటో నడుపుకుంటూ ఉపాధి పొందుతూ తల్లిదండ్రులతో కలిసి ఉండేవాడు.2021లో వెంకటేశ్వర నాయక్ చనిపోవడంతో.. తల్లి లక్ష్మీబాయి బాధ్యత చిన్న కుమారుడు హనుమంతునాయక్‌పై పడింది. అయితే తల్లి పోషణను హనుమంతు విస్మరించాడు.. ఆమె కుమారుడిపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదు కూడా చేశారు. ఏకంగా జిల్లా కలెక్టర్ స్పందించి ఇచ్చిన ఆదేశాలను కూడా హనుమంతు నాయక్ పట్టించుకోలేదు. ఆ వెంటనే బాధితురాలు లక్ష్మీబాయి కొడుకుపై హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ జరిగింది. ఇరువైపులా వాదనలు విన్న ఏపీ హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దర్శిలోని ఇంటిని తల్లి లక్ష్మీబాయిని అప్పగించాలని కుమారుడు హనుమంతు నాయక్‌ను ఆదేశించింది. కోర్టు నుంచి ఆదేశాలు రావడంతో స్థానిక తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, పోలీసులు రంగంలోకి దిగారు. వీరు హనుమంతు నాయక్‌ను ఇల్లు ఖాళీ చేయించారు.. అక్కడి నుంచి సామానులను తరలించారు. దీని వెనుక తన సోదరుడు ఉన్నాడని.. తాను ఇంట్లో ఉండకుండా అన్యాయం చేశాడని హనుమంతు నాయక్ ఆరోపించాడు. తల్లిదండ్రుల్ని పట్టించుకోని పిల్లలకు ఈ హైకోర్టు తీర్పు ఓ పాఠంగా మారిందనే చెప్పాలి.

# ఢిల్లీలో ఆసక్తికర పరిణామం.. నారా లోకేష్‌తో ప్రశాంత్ కిషోర్ భేటీ?, ఏం చర్చించారంటే!



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. అయితే లోకేష్ ఢిల్లీలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమావేశమైనట్లు తెలుస్తోంది. ఇద్దరి భేటీ దాదాపు గంటకుపైగా కొనసాగినట్లు చెబుతున్నారు. తాజా రాజకీయాలపై ఇద్దరు చర్చించనట్లు సమాచారం. అయితే తెలంగాణలో టీడీపీ బలోపేతంపై ప్రశాంత్ కిషోర్‌తో నారా లోకేష్ చర్చించనట్లు తెలుస్తోంది.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఢిల్లీలో ఆసక్తికర పరిణామం జరిగినట్లు తెలుస్తోంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో మంత్రి నారా లోకేష్ సమావేశమైనట్లు ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసం 1-జన్‌పథ్‌కు ప్రశాంత్ కిషోర్ వచ్చారని.. అక్కడ లోకేష్‌తో దాదాపు గంటకు పైగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే లోకేష్, ప్రశాంత్ కిషోర్ భేటీకి సంబంధించిన వివరాలపై ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం లేదు. మంత్రి నారా లోకేష్, ప్రశాంత్ కిషోర్‌లు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలుస్తోంది.లోకేష్ ప్రశాంత్ కిషోర్‌తో భేటీలో తెలంగాణలో టీడీపీ బలోపేతంపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. దేశ రాజకీయ పరిస్థితులు, బీహార్‌లో పరిస్థితులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రశాంత్ కిషోర్ తెలంగాణలో తెలుగు దేశం పార్టీ బలోపేతంపై ఇప్పటికే కొన్ని ప్రణాళికలను టీడీపీ పెద్దల ముందు ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో 2019 ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఐప్యాక్ వైఎస్సార్‌సీపీ తరఫున పనిచేసింది. ఆ తర్వాత ఐప్యాక్ నుంచి ఆయన బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రశాంత్ కిషోర్ బీహార్‌లో 'జన్ సురాజ్' పేరుతో సొంతగా పార్టీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా ప్రశాంత్ కిషోర్ చంద్రబాబు, నారా లోకేష్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే.ఢిల్లీలో మంత్రి లోకేష్ రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. 'ఢిల్లీ రైల్ భవన్ లో కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని కలిసాను. రైల్వే బడ్జెట్ లో ఎపికి అత్యధికంగా కేటాయింపులు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపాను. ఈ సందర్భంగా ఆయనను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించాను. ఆంధ్రప్రదేశ్ లో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధి కి తీసుకుంటున్న చర్యలు, నూతనంగా తీసుకొచ్చిన పాలసీల గురించి వివరించాను. ఇటీవల కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని కోరాను. ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ విప్లవంతో డేటా సిటీలకు పెద్దఎత్తున డిమాండ్ రాబోతుంది. ఏఐతో వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ డేటా సిటీల ఏర్పాటుకు అవసరమైన ప్రత్యేక పాలసీల రూపకల్పన, సింగిల్ విండో పద్ధతిలో కేంద్రం నుండి అనుమతులు సులభతరం చేయాలని కోరాను. మంగళగిరిలో ఎన్నో ఏళ్లుగా 800 నిరుపేద కుటుంబాలు నిరుపయోగంగా ఉన్న రైల్వే భూముల్లో నివసిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించండని కోరాను. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తామని చెప్పాను' అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

# ఏపీలో రూ.96,862 కోట్లతో భారీ పరిశ్రమ.. ఆ జిల్లాకు మహర్దశ, కేంద్రం కీలక ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రూ.96 వేల కోట్లతో భారీ పరిశ్రమ రాబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ ప్రకటించారు. ఆరు వేల ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టు వ్యయం మొత్తం రూ.96,862 కోట్లు అని తెలిపారు. రాజ్యసభలో టీడీపీ ఎంపీ బీద మస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాజ్యసభలో తెలుగు దేశం పార్టీ ఎంపీ బీదమస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ కీలక ప్రకటన చేశారు. ఏపీలోని నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రూ.96,862 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ రిఫైనరీ ద్వారా ఏటా 9-12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేయొచ్చన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని.. పెట్టుబడి వ్యయంలో 75% మొత్తాన్ని ప్రోత్సాహకాల రూపంలో వచ్చే 25 ఏళ్లలో చెల్లిస్తుంది అన్నారు. అలాగే రీసెర్చ్, డెవలప్‌మెంట్ లెక్కల ప్రకారం 2022-23 ప్రకారం.. 2020-21 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధి వాటాలో ఔషధ రంగం 33 శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉందని.. 2016లో విశాఖపట్నంలో నైపర్ విద్యాసంస్థను కేంద్రం మంజూరు చేయలేదని కేంద్రమంత్రి చెప్పారు.విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు సంబంధించి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కీలక ప్రకటన చేశారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు 2024 డిసెంబర్ 31 నాటికి రూ.38,965 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. లోక్‌సభలో ఎంపీలు సీఎం రమేష్, వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. 'గతేడాది ఏప్రిల్- డిసెంబర్ మధ్యకాలంలో రూ.12,615.03 కోట్ల ఆదాయం రాగా.. రూ.3,943.43 కోట్ల నష్టం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ నాటికి ప్లాంట్ 2.68 మిలియన్ టన్నుల హాట్ మెటల్, 2.37 మిలియన్ టన్నుల సేలబుల్ స్టీల్‌ను ఉత్పత్తి చేసింది. సంస్థకు మూలధన వాటా కింద రూ.10,300 కోట్లు సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2024 సెప్టెంబర్‌లో రూ.500 కోట్ల అత్యవసర నిధి కూడా అందించింది. రూ.1,140 కోట్ల వర్కింగ్ కేపిటల్ లోన్‌ను 7% నాన్‌క్యుమిలేటివ్ ప్రిఫరెన్స్ షేర్ కేపిటల్‌గా మారుస్తున్నాం. దీన్ని పదేళ్ల తర్వాత ఉపసంహరించుకోవచ్చు. ఆర్ఐఎన్ఎల్ చాలా ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు వేతనాలు పాక్షికంగా చెల్లించింది. ఈ సమస్యలను అధిగమించి సంస్థ యథాతథంగా నడవడానికే కేంద్రం మూలధనం సమకూరుస్తోంది"అని తెలిపారు.ఇండియా కొబ్బరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరింది.. దేశంలో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో హిందూపురం టీడీపీ ఎంపీ బీకే పార్థసారథి ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'ఆంధ్రప్రదేశ్‌లో 1.07 లక్షల హెక్టార్లలో 11.81 లక్షల టన్నులపరంగా దిగుమతి రానుంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ తర్వాత దేశంలో అత్యధిక పంట దిగుబడి ఏపీలోనే ఉంది. ఆంధ్రప్రదేశ్ రైతులు కొబ్బరి దిగుబడిలో కొత్త రికార్డు స్థాపించారని, అందుకు వారిని అభినందిస్తున్నాను' అన్నారు. అలాగే ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనను ప్రతి పంటకూ విస్తరించాలని టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు.

# నర్సీపట్నం బ్యాంకులోకి పెట్రోల్ క్యాన్.. మేనేజర్ రూమ్‌లో చల్లేందుకు, ఏమైందంటే!



అనకాపల్లి : జిల్లా నర్సీపట్నం డీసీసీబీ బ్యాంకులోకి ఓ వ్యక్తి పెట్రోల్ క్యాన్లతో ఎంట్రీ ఇచ్చాడు. ఏకంగా మూడు ప్లాస్టిక్ క్యాన్లలో 30 లీటర్ల పెట్రోల్ తీసుకువచ్చాడు. బ్యాంకులోపల మేనేజర్ రూమ్‌లో పెట్రోలు పోసేందుకు ప్రయత్నించాడు. వెంటనే బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి అతడి చేతిలో పెట్రోల్ క్యాన్‌ను లాక్కున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. వారు వచ్చి అతడ్ని అదుపులోకి తీసుకున్నారు.. ఏం జరిగిందని ఆరా తీస్తే..అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఓ వ్యక్తి బ్యాంకులో పెట్రోల్ క్యాన్లతో హల్చల్ చేశాడు. అనకాపల్లి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) నర్సీపట్నం శాఖ ఉంది. రోలుగుంట మండలం జానకిరామపురంలో మంగళవారం ఉదయం.. పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం) సీఈవో బీవీవీవీఎస్ఆర్‌జీ రామకృష్ణ మరో వ్యక్తితో కలిసి బ్యాంకులోకి వచ్చాడు. తన వెంట మూడు క్యాన్లలో పెట్రోలుతో లోపలికి వెళ్లాడు.. గమనించిన సిబ్బంది అతడ్ని అడ్డుకున్నారు. బ్యాంకులో సిబ్బందిని పక్కకు తోసేసి మరీ రామకృష్ణ ఓ పెట్రోలు క్యాన్‌తో మేనేజరు ఎల్‌కేఎన్ నాయుడు క్యాబిన్‌లోకి వెళ్లాడు. అక్కడ క్యాన్ మూత తీసి పెట్రోల్ పోసేందుకు ప్రయత్నించాడు.వెంటనే బ్యాంక్ సిబ్బంది అప్రమత్తమై రామకృష్ణ చేతిలో ఉన్న పెట్రోలు క్యాన్ లాక్కున్నారు.. అతడ్ని బయటకు తీసుకొచ్చారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. వారు బ్యాంకుకు చేరుకుని రామకృష్ణతో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బ్యాంకులో ఉన్న సీసీ ఫుటేజ్‌ను కూడా ఈ మేరకు బ్యాంక్ మేనేజర్ ఎల్‌కేఎన్ నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జానకిరామపురం పీఏసీఎస్ సీఈవో రామకృష్ణ, ఉద్యోగులు మడక దేవుడు, సాయి పథకం పెట్రోల్ తీసుకొచ్చి బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారుల్ని భయపెట్టారని.. తనకు వారి నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో బ్యాంకులో సిబ్బంది, ఖాతాదారులు బయటకు వెళ్లకుండా తాళాలు వేసినట్లు తెలుస్తోంది.తనకు జీతం ఇవ్వడంలేదని.. అందుకే ఆత్మహత్య చేసుకుందామని పెట్రోల్ క్యాన్‌లతో బ్యాంకుకు వచ్చినట్టు రామకృష్ణ చెప్పినట్లు తెలుస్తోంది. జానకిరామపురం పీఏసీఎస్ సీఈవో రామకృష్ణ రైతుల నుంచి వసూలు చేసిన సొమ్ములో రూ.66 లక్షలు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఉన్నాయని.. ఆ డబ్బుల్ని సొంతానికి వాడేసుకున్నారని డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ అంటున్నారు. ఈ అంశంపై విచారణ పూర్తి చేసి చర్యలకు సిద్ధం కావడంతోనే రామకృష్ణ ఇలా చేశారన్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# అమెరికా నుంచి తిరిగివచ్చిన భారతీయుల పరిస్థితి ఏంటి? ఇక్కడా సమస్యలు తప్పవా..?



న్యూఢిల్లీ : అమెరికాలో ఉన్నన్నాళ్లు ఒక రకం జీవితాన్ని గడిపారు భారతీయ అక్రమ వలసదారులు. అభద్రత, భయంతో కూడిన జీవితాన్ని వెళ్లదీశారు. అయితే జీతాన్ని డాలర్లలో చూసుకోవడానికి, డాలర్ డ్రీమ్స్‌ను సాకారం చేసుకోవడానికి ఆ కష్టాలను భరించారు, సహించారు. అయితే ఇప్పుడు అమెరికన్ చట్టాలను ఉల్లంఘించిన వాళ్లను, వీసా గడువు ముగిసినా అక్కడే ఉంటున్నవాళ్లను భారత్‌కు తిరిగి పంపించే ప్రక్రియను షురూ చేశారు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.అయితే భారత్‌కు తిరిగి వచ్చాక వాళ్ల పరిస్థితి ఎలా ఉండబోతోంది. డాలర్ల వేటలో విదేశంలో చాలా కష్టాలు పడ్డారు. ఇక స్వదేశంలో వాళ్లు ఊపిరి పీల్చుకోవచ్చా? భారత్లో పెద్దగా సంపాదించలేకపోయినా, కావాల్సినంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉంటాయా..? అయితే వాళ్లు ఇక్కడ ఎలాగోలా హాయిగా బతికేయొచ్చనుకుంటే, అదంత ఈజీ కాదంటున్నారు నిపుణులు.

**మెడికల్ స్క్రీనింగ్**

ఈ అక్రమ వలసదారులు భారత్‌లో అడుగు పెట్టగానే చాలా రకాల పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందులో మొదటిది మెడికల్ స్క్రీనింగ్. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవ్వగానే వాళ్లు ఇంటికి పోవడానికి వీలు ఉండదు. ఎయిర్‌పోర్టులోనే వాళ్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులో వాళ్లకు అంటువ్యాధులు, తీవ్రమైన రోగాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తారు. అలాంటివి ఏమైనా ఉంటే వాళ్లను క్వారంటైన్‌కు తరలిస్తారు.

**ఇమ్మిగ్రేషన్ ఇంటరాగేషన్**

ఇక నెంబర్ 2..ఇమ్మిగ్రేషన్ ఇంటరాగేషన్. ఇది అత్యంత కఠినంగా ఉంటుంది. అమెరికాలోకి అక్రమంగా వెళ్లిన భారతీయులు.. అక్కడికి ఎలా వెళ్లారు. ఎందుకు వెళ్లారు వంటి ప్రశ్నలను అధికారులు సంధిస్తారు. ఇక అమెరికాలో వాళ్లకు ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయో ఆరా తీస్తారు. అక్కడ సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారా? సంఘ వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయా అనే అంశాలపై గుచ్చిగుచ్చి ప్రశ్నించే అవకాశముంది.

**పాస్‌పోర్టు రద్దు.. బ్లాక్‌లిస్ట్ భయం!**

ఈ ఇమ్మిగ్రేషన్ ఇంటరాగేషన్‌లో పోలీసులతో పాటు ఇంటెలిజెన్స్ అధికారులు కూడా పాల్గొంటారు. ఒకవేళ అక్రమ వలసదారులు ఏదైనా తప్పు చేసినట్లు, ఈ ఇంటరాగేషన్‌లో తేలితే వాళ్లకు ఇబ్బందులు తప్పవు. ఫారినర్స్ యాక్ట్ ఉల్లంఘన కింద వాళ్ల పాస్‌పోర్టును రద్దు చేస్తారు. వాళ్లు ఇక విమానం ఎక్కడానికి కూడా వీలు ఉండదు. ఎక్కడికి పడితే అక్కడికి స్వేచ్ఛగా వెళ్లే అవకాశం ఉండదు. ఎక్కడకు వెళ్లాలన్నా అధికారుల అనుమతి తీసుకోవాలి. దీనికితోడు వాళ్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతారు. వాళ్ల మీద క్రిమినల్ ప్రొసీడింగ్స్.. అంటే వాళ్ల నేర కార్యకలాపాలపై విచారణ మొదలవుతుంది. వాళ్ల బ్యాంకు అకౌంట్లు సీజ్ అయిపోతాయి. దీంతో ఆర్థికంగా కూడా తిప్పలు తప్పవు. భారత్లో కూడా ఉద్యోగాలు రావు. ఇలా అన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# సికింద్రాబాద్-అయోధ్య ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే



అమరావతి :ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటించింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భవనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది.ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు.ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యను పెంచుతోంది

# ఏపీ-తెలంగాణ మధ్య గ్లాస్ బ్రిడ్జి.. పైన వాహనాలు, కింద పడవలు.. టూరిస్ట్ స్పాట్‌గా..!



అమరావతి : ఏపీ-తెలంగాణ మధ్య పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే కృష్ణా నదిపై గ్లాస్ బ్రిడ్జిని నిర్మించి పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. అయితే ఈ గ్లాస్ బ్రిడ్జిపై రోడ్డును నిర్మించి వాహనాలు వెళ్తే.. కింద పడవలు వెళ్లనున్నాయి. దీంతో పర్యాటకులకు మరింత అద్భుతమైన అనుభూతి కలగనుంది. కృష్ణా నదిలో కేవలం 2 పిల్లర్లపైనే ఈ బ్రిడ్జిని నిర్మిస్తుండటం గమనార్హం. ఈ గ్లాస్ బ్రిడ్జికి సంబంధించి మరిన్ని విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేషనల్ హైవే నిర్మాణం పూర్తి అయితే నల్లమల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. ఈ క్రమంలోనే కొల్లపూర్ ప్రాంతం టూరిస్ట్ హబ్‌గా మారనుంది. ఈ మార్గంలో ఏపీ, తెలంగాణ సరిహద్దుల్లో కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇక ఈ బ్రిడ్జికి మరో స్పెషాలిటీ ఉంది. ఈ వంతెనను రెండు ఫ్లోర్లలో నిర్మించను ండగా.. పైనుంచి వాహనాల రాకపోకలు సాగనున్నా యి. ఇక దాని కింది అంతస్తులో గ్లాస్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఈ గ్లాస్ బ్రిడ్జిపై ప్రయాణిస్తూ.. కింద కృష్ణా నది అందాలను పర్యాటకులు ఆస్వాదించేలా రూపొందించనున్నారు. పైన వాహనాలు, కింద పడవలను చూస్తూ పర్యాటకులను మంత్రముగ్ధులను చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లా కొట్రా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల వరకు 167-కే హైవే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అయితే ఈ గ్లాస్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. కొల్లాపూర్ పర్యాటక హబ్‌గా మారనుండగా.. ఇక ఈ బ్రిడ్జి నిర్మాణానికి నేషనల్ హైవే సంస్థ టెండర్లను పిలవడంతో నల్లమల ప్రాంతం మరింత అందాలను సంతరించుకోనుంది. మొత్తం రూ.1082.56 కోట్లతో నిర్మించే ఈ బ్రిడ్జిని.. తెలంగాణలోని సోమశిల(మల్లేశ్వరం) నుంచి ఏపీలోని సంగమేశ్వరం వరకు కృష్ణా నదిపై నిర్మించనున్నారు. అయితే దాదాపు1.77 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ బ్రిడ్జిని కేవలం రెండు పిల్లర్లపైనే నిర్మించనుండటం మరో విశేషం.ఈ డబుల్ స్టోర్డ్ బ్రిడ్జి పైనుంచి వాహనాలు వెళ్తాయి. ఇక కింది అంతస్తులో గ్లాస్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. కృష్ణా నది అందాలు చూసేందుకు గ్లాస్ బ్రిడ్జిపై నుంచి నడిచివెళ్లేలా ఏర్పాట్లు చేస్తారు. ఇక ఆ గ్లాస్ బ్రిడ్జి నుంచి కింద కృష్ణా నదిలో ప్రవహించే పడవలు, బోట్లు, లాంచీలను చూసే అవకాశం ఉంటుంది. ఇక నదిలో పడవలు వెళ్లేందుకు రెండు పిల్లర్ల మధ్య 482 మీటర్ల దూరం ఉండేలా ఈ బ్రిడ్జిని నిర్మించనున్నారు.ఇక నేషనల్ హైవే-167కే నిర్మాణంతో పాటు ఈ ఐకానిక్ బ్రిడ్జి పనులు పూర్తి అయితే కొల్లాపూర్ పర్యాటక హబ్‌గా మారనుందని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాంతం మొత్తం నల్లమల అడవితో పాటు కృష్ణా నది బ్యాక్ వాటర్‌తో రెండు నదులు కలిసి ప్రవహిస్తున్నట్లుగా ఉంటుంది. కొల్లాపూర్ సంస్థానం, రాజావారి కోట, మాధవస్వామి ఆలయం, సోమశిల, అమరగిరి, మల్లేశ్వరం, మంచాలకట్ట, జటప్రోల్ ప్రాంతాలు ఆధ్యాత్మిక, ఎకో టూరిజం, వాటర్ స్పోర్ట్స్, సోమశిల నుంచి శ్రీశైలం లాంచీ ప్రయాణంతో ఆ ప్రాంతం మొత్తం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నారు.మరోవైపు.. ఆ నల్లమల పర్యాటక ప్రదేశాలను తెలంగాణ టూరిజం, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్?తో పాటు నేషనల్ హైవే సంస్థ కూడా ప్రచారం చేసుకుంటున్నాయి. ఇక సప్తనదుల సంగమ క్షేత్రంలో ఏడాదిలో 9 నెలల పాటు కృష్ణా నదిలో మునిగి ఉండే సంగమేశ్వర ఆలయం, అంకాలమ్మ కోట వంటివి కూడా అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# జగన్ జిల్లా పర్యటనల షెడ్యూల్ ఖరారు..!



అమరావతి : మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. లండన్ పర్యటన నుంచి వచ్చిన జగన్ తాజాగా పార్టీ ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. పథకాల అమలు పైన తాజాగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పైన చర్చ జరిగింది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పైన ప్రస్తావనకు వచ్చింది. అదే సమయంలో పార్టీ నేతలంతా ప్రజలతోనే ఎక్కువగా ఉండాలని జగన్ నిర్దేశించారు. మెడికల్ సీట్ల పై ప్రభుత్వ తీరు పై పోరుబాట చేపట్టాలని నిర్ణయించారు. ఇక, జిల్లాల వారీగా పర్యటనలు.. పార్టీ సమావేశాల నిర్వహణ పైన జగన్ స్పష్టత ఇచ్చారు.

**పార్టీ నేతలతో భేటీ**

పార్టీ ముఖ్య నేతలకు జగన్ కీలక దిశా నిర్దేశం చేసారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పైన చర్చించారు. ప్రభుత్వం పైన ఎనిమిది నెలల కాలంలోనే వ్యతిరేకత కనిపిస్తోందని పార్టీ నేతలు జగన్ కు వివరించారు. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం నాడు నిర్వహించే కార్యక్ర మాల పైన కార్యాచరణ ఖరారు చేసారు. వైద్య కళాశాలల ప్రయివేటీకరణ.. సీట్ల తగ్గింపు అంశం పైన పోరుబాట నిర్వహించాలని పార్టీ నేతలకు జగన్ సూచించారు. పెన్షన్ల కోత విధిస్తున్న విధానం.. ఎంత మంది లబ్ధిదారులు జిల్లాల వారీగా పెన్షన్లు నష్టపోతున్నారనే లెక్కలను జగన్ ఆరా తీసారు. అదే విధంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపుల పైన చర్చ జరిగింది.

**కీలక నిర్ణయాలు**

పోలవరం ఎత్తు కుదింపు.. నిధుల ప్రకటన అంశం పైన సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ఎత్తు తగ్గించటం ద్వారా ప్రాజెక్టు లక్ష్యం దెబ్బ తిని.. కేవలం ఒక డామ్ తరహాలో పోలవరం నిలిచే అవ కాశం ఉందనే అభిప్రాయం వెల్లడైంది. స్టీల్ ప్లాంట్ కు కేంద్ర నిధులు.. ప్రణాళికల పైనా చర్చకు వచ్చింది. విజయ వాడలో ముంపు ప్రాంతానికి నిధుల గురించి పట్టించుకోవటం లేదని.. ప్రభుత్వం చేస్తున్న అప్పుల అంశాన్ని జగన్ వద్ద నేతలు ప్రస్తావించారు. నేతలంతా జిల్లాల వారీగా స్థానిక అంశాల పైన కార్యాచరణ ఖరారు చేసుకొని.. ప్రజల తోనే మమేకం అవ్వాలని జగన్ నిర్దేశించారు. పార్టీ కేడర్ తో ఎక్కువగా ఉంటూ... కలిసి కట్టుగా నిర్ణయం తీసుకోవాలని సూచిం చారు. అసెంబ్లీ సమావేశాల గురించి చర్చ జరిగింది.

**జిల్లా పర్యటనలు**

బడ్జెట్ సమావేశాలు కావటంతో హాజరు అవ్వాల్సిన అంశం పైన నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఇక, జగన్ ఉమ్మడి జిల్లాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశాలను పూర్తి చేసిన తరువాత జిల్లాల పర్యటనలు ప్రారంభిస్తానని నేతలకు స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఏడు జిల్లాల నేతలతో సమావేశాలు పూర్తయ్యాయని.. మిగిలినవి పూర్తి చేయాల్సి ఉందని నేతలకు వివరించారు. వీటిని పూర్తి చేసి ఉగాది నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభిస్తానని జగన్ స్పష్టం చేసారు. తొలుత సంక్రాంతి తరువాత జిల్లాల పర్యటనలు ప్రారంభిస్తానని జగన్ చెప్పినా.. లండన్ పర్యటన తో వాయిదా పడింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తో ఇక, ఉగాది నుంచి తన పర్యటన లు ఉంటాయని జగన్ వెల్లడించారు

# పవన్ అనూహ్య నిర్ణయం - గేమ్ ఛేంజర్..!



అమరావతి : ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిలో కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. కూటమిలో భాగస్వాము లుగా ఉంటూనే సొంతంగా బలోపేతం కావటం పైన బీజేపీ, జనసేన కొత్త కార్యాచరణతో ముందుకెళ్తున్నాయి. ఢిల్లీ కేంద్రంగా మంత్రాంగం సాగుతోంది. కొద్ది రోజులుగా మౌనంగా కనిపిస్తున్న పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్డీఏలో భాగ స్వామిగా ఉన్న పవన్.. ఇప్పుడు ఏపీతో పాటుగా దక్షిణాది రాష్ట్రాల పైన ఫోకస్ చేసారు. రాజకీయం గా పవన్ నిర్ణయం గేమ్ ఛేంజర్ గా నిలిచే అవకాశం ఉంది.

**పవన్ కొత్త వ్యూహం**

పవన్ కల్యాణ్ ఏపీతో పాటుగా దక్షిణాది రాష్ట్రాల పైన గురి పెట్టారు. జమిలి ఎన్నికల దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇదే సమయంలో దక్షిణాదిన ఏపీలో మినహా.. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ అధికార ంలో లేదు. ఏపీలోనూ కూటమి భాగస్వామిగా ఉంది. దక్షిణాదిలో ఎంతో కాలంగా ఎదగాలని చూస్తున్న బీజేపీ కర్ణాటకకు మాత్రమే పరిమితం అయింది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కు దక్షిణాది రాష్ట్రాల బాధ్య తలు అప్పగించేలా కసరత్తు జారుతోంది. తిరుపతి లడ్డూ వివాదం వేళ పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు డిమాండ్ తెర మీదకు తెచ్చారు. దేశ వ్యాప్తంగా పవన్ డిమాండ్ కు మద్దతు లభించింది.

**పవన్ యాత్ర వెనుక**

ఇక, ఇప్పుడు పవన్ కొత్త యాత్ర ప్రారంభిస్తున్నారు. హైందవ ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటే లక్ష్యంగా పవన్ అడుగులు వేస్తున్నారు. ఇందు కోసం మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా ఐదు రోజుల పాటు దక్షిణ భారత దేశంలోని ప్రముఖ ఆల యాలను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముందుగా కేరళ, తమిళ నాడులోని ప్రముఖ ఆల యాలను దర్శించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ముందుగా పవన్ త్రివేండ్రం నుంచి ఆలయాల సందర్శనను ప్రారంభిం చనున్నారు. అనం త పద్మనాభ స్వామి ఆలయం సందర్శనకు వెళు ,న్నారు.

**పవన్ డిమాండ్**

ఆ తరువాత వరుసగా ప్రముఖ ఆలయాలను సందర్శించేలా పవన్ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. వ్యక్తిగత టూర్ లో భాగంగా సింగపూర్ వెళ్లిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఏపీతో సహా తెలంగాణ, కేరళ, తమిళనాడులో ఎన్డీఏ బలోపేతం దిశగా కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తు న్నారు. పవన్ డిమాండ్ చేస్తున్న సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం ఇప్పటికే ఆరెస్సెస్ ముఖ్య నేతలు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో..బీజేపీ నాయకత్వం సైతం భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో భాగంగా ఆచితూచి వ్యవహరిస్తోంది. పవన్ తాజా నిర్ణయం దక్షిణాదిన రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. ఇక, ఇటు ఏపీలోనూ జనసేన ప్లీనరీ వేదిక నుంచి పవన్ రాజకీయంగా కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్ధం అవుతున్నారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# The digital age and the decline of meaningful connections

In a time when relationships are often reduced to fleeting digital interactions, staying connected through phone calls filled with warmth and laughter shows genuine careThere is a remarkable trait I have observed in my 92-year-old mother-in-law, a habit that sets her apart in an age where relationships are often reduced to fleeting digital exchanges. She remembers former colleagues, distant relatives, neighbours who once lived next door. And more than just remembering them, she stays in touch.At an age when many resign themselves to solitude, she picks up the phone and calls people from decades ago. Not just text messages, voice notes, or hurried "Hope you're well" followed by silence. She calls, she converses, she cares. It is a simple act, yet in today's world, it feels almost extraordinary.Her phone conversations are not perfunctory check-ins; they are rich tapestries of shared history, laughter, and updates on each other's lives. And the warmth with which she is received at the other end of the line is a testament to the bonds she has nurtured over the years. She is remembered because she remembers. She is loved because she has loved.It makes me wonder: What are we losing in this hyper-connected yet increasingly impersonal world?Relationships today are often sustained by a string of forwarded messages, impersonal likes on social media, and hastily typed responses to keep up appearances. In the race for efficiency, we have sacrificed depth.Consider this: How many times have we opted to send a WhatsApp message instead of calling, simply because it's quicker? How often do we reply with an emoji rather than words that could convey something deeper? I suspect relationships have become more superficial, and perhaps we are to blame. It is easier to type a quick "Happy birthday!" than to call and hear the person's voice. It is more convenient to react to a post than to ask, "How have you really been?"And yet, watching my mother-in-law, I realise that relationships, like wealth, require investment. The bonds we forge and sustain over time are the greatest savings we make in life. They are the human equivalent of a well-kept treasure-present when we need warmth, support, and belonging.One of the reasons we don't stay in touch is because we assume people are busy. They probably don't have time to talk. Or worse, we convince ourselves that if they really cared, they would call us too. And so, we let months slip into years, waiting for the other person to make the first move.But my mother-in-law doesn't wait. She doesn't hesitate to pick up the phone, regardless of how long it has been. And what's more, people respond to her with the same warmth and eagerness. It reminds me that relationships are not about keeping score; they are about keeping the connection alive.A strong social network isn't just about having company for celebrations; it is also about having shoulders to lean on in times of need. It is about knowing that when life throws its uncertainties at us, there will be familiar voices to comfort us, guide us, and remind us that we are not alone. And yet, many people find themselves growing lonelier with age, not because they lack family or friends, but because they did not nurture those bonds.What would it take for us to revive the lost art of staying in touch? It doesn't take grand gestures. It doesn't require hours of free time. Sometimes, all it takes is a simple phone call. A heartfelt message. A conversation that goes beyond the surface.

**So here's a small invitation:**Think of someone you haven't spoken to in a while-perhaps an old schoolmate, a former colleague, or a distant cousin. Instead of sending a message, call them. Ask about their life. Listen to their stories. Share something about yours. It may feel unfamiliar at first, but you may be surprised at how quickly the warmth returns.

# A fierce three-way battle for the capital's throne

With a closely contested fight and shifting voter sentiments, the Delhi election results could send ripples across the national political landscapeChilly Delhi, though, the blitzkrieg of a high-octane election campaign, not bordering on the sort of "AAP-da" while going at hammer and tongs of Tu-Tu-Mai-Mai storm during a prime-time TV news show, for claiming Delhi Ki Kursi, has heated the political cauldron. A strong 1.55 crore voters of Delhi are basking in the sunshine of campaign songs for the Delhi Assembly Elections 2025: "Bahane Nahi Badlav Chahiye…" rendered by BJP against the AAP's Bhojpuri-laced tagline "Babua Phir Se CM Hoyihe... Delhi Ke Badal Dihe Surat, Suhawan, Khubsurat Ho, A Rajaji..." From all perspectives, who will win the ballot battle?Will AAP score a hat-trick? Or will the resurgent Bharatiya Janata Party (BJP), relying on Prime Minister Narendra Modi as its face, hit Mauka (anti-incumbency) Pe Chauka? Or will the Grand Old Party deliver the googly of "Har Jarurat Hogi Puri, Dilli Mein Congress Hai Jaruri," an effort to regain its lost electoral ground in the triangular contest? The fate of Delhi will be sealed on February 5 when people exercise their franchise. And the D-day, February 8, when the results will be announced, will blow the conch of the new beginning of the 70-member eighth Vidhan Sabha.The Phalodi Satta Bazar, which earlier showed AAP crossing the majority mark of 36, has revised its estimates. The Arvind Kejriwal-led AAP—whose mainstay of incorruptibility is being challenged by the Congress and BJP, which have levelled allegations against its top brass leaders—could clock a significantly reduced tally this time around.According to the latest revised estimates, the BJP—which looks bullish after its recent victories in Maharashtra and Haryana—may bag around 31 seats, a good 5 seats short of the majority mark. A projection of a wafer-thin margin of victory between the AAP-BJP fierce slugfest has made party workers and strategists somersault to pump up their tally amidst the Delhi election campaign hitting its last leg.To woo voters, manifestos, guarantees, and welfare schemes appear to be tearing apart the atmosphere of the city-state. The Delhi Assembly Elections 2025 appear to be a big freebie face-off. Mahila Samman Yojana, Sanjeevani Yojana, Sankal Patra, Ayushman Bharat Scheme, Yuva Udaan Yojana, Pyari Didi Yojana, et al—innocent voters find themselves in an Alice-in-Wonderland.

**BJP Resurgence**

Winning the Delhi assembly poll has become an Achilles' heel for the PM Modi-led BJP while the saffron juggernaut swept Delhi's seven seats in the Lok Sabha Elections in 2014, 2019 and 2024. Having last won the Delhi election in 1993, the BJP wants to turn the tide this time by dismantling the proverbial equation of Modi for PM and Kejriwal for CM. Riding on the cusp of being the only party among the three in 2020 to have recorded an increased vote share, the BJP is leaving no stone unturned to repeat this achievement in 2025 as well. For the BJP, the road to victory runs through North and Northwest Delhi. In the Wazirpur constituency, Prime Minister Narendra Modi handed over keys to more than 1,650 flats to slum residents, creating a significant connection with local voters. Key areas like Chandni Chowk, Northwest Delhi, and Northeast Delhi have become pivotal grounds for the BJP's potential resurgence.The BJP should prioritize the 38 constituencies where it secured over 40% of the vote share in 2020. Out of these, the party narrowly lost 17 seats to AAP by less than five percentage points but managed to win eight. These represent easier opportunities to gain ground. For the remaining 21 seats, the BJP will aim to capitalize on anti-incumbency sentiments against AAP to sway voters in its favour.

**AAP Strategy**

AAP of 2025, which might dominate the elections as the C-Voter survey suggests, looks different from its 2020 avatar. The Lok Sabha Elections 2024



speaks volumes that APP, despite an alliance with Congress, drew nought in all seven parliamentary seats of Delhi. Kejriwal's AAP looks lacking in sympathy as experts opine. Besieged with corruption charges and stern anti-incumbency, AAP has meticulously evolved strategies to launch popular welfare schemes to outweigh the allegations.The party leaders are burning the midnight oil to retain floating voters who keep changing allegiance during the Lok Sabha polls and assembly elections. Kejriwal's poll manoeuvre is trying hard to win the hearts of Dalit and Muslim voters. AAP has viscerally attracted voters from the Purvanchal community—a key demographic in Delhi hailing from Uttar Pradesh, Bihar and Jharkhand that account for around 40 per cent of the electorate and holds a significant sway on 27 seats—by connecting the community on the ground level as the party, according to media grapevine, has held around 600 meetings in this context. Congress RevivalWith nothing to lose, Congress, which went from dominating Delhi's electoral landscape from 1998 to 2013 to not having a single MLA since, has entered the poll fray late yet remains determined to lock horns with AAP and dislodge the Kejriwal-led establishment from power, avenging the campaign that cost the UPA government heavily over a decade ago. The results of the 2022 Delhi Municipal polls, in which Congress won five wards in the Northeast district areas that were hit by the riots, buttress the perception that the minority community is disillusioned with AAP.This electoral scenario could reinforce the poll fortune of the BJP, especially the vote bank of Muslims—21.6 lakh in the national capital—who have Congress in their heart and AAP in mind.The Muslim voters could play a key role in six assembly seats: Babarpur (35 per cent), Okhla (43 per cent), Seelampur (50 per cent), Matia Mahal (48 per cent), Mustafabad (36 per cent), and Ballimaran (38 per cent). In that sense, if Muslims—accounting for 12.86 per cent of Delhi's population—are divided between Congress and AAP, BJP will have the upper hand.The Delhi Elections 2025 is deemed the cynosure of all states' eyes.The domino effect of its results, which will be declared on February 8, could rattle the poll pitch in Bihar, West Bengal, Assam, Tamil Nadu, Puducherry, and Kerala, where assembly polls are slated to take place in 2025-26. If BJP wins, it will boost the image of the National Democratic Alliance, positioning BJP on top to record a hat-trick after winning Maharashtra and Haryana. On the other side, the victory of AAP will zoom out the political credibility of Arvind Kejriwal as a principal challenger to PM Modi. Also, if it loses the poll battle, the ramifications of which will give a jolt to Punjab, where AAP is in power. Trying to make the high-decibel contest triangular, Congress has put a concentrated campaign in the boroughs dominated by Dalits and minorities.If the grand old party succeeds in regaining the space it had in 2013—after being relegated to the third position behind BJP and AAP, bagging only eight seats—Congress will muster the courage to reach the position it held in 2008 when it secured 43 seats with around 40 per cent of the votes. So far in the campaign, there is no Kejriwal wave, nor is BJP having tailwinds. In the BJP vs AAP battle, only February 8 will decide who will get the reins of the Delhi Sultanate.

# A Dark Cloud Before The Golden Dawn



Are we past the point of no return, or is there still hope for a new dawn?None of us would deny the fact that the whole world is in chaos today. The human race is in more pain and suffering than ever before. The root cause of this is, because three key powers i.e., religion, politics and science that run the world have miserably failed to function by their essential characteristics to look after the wellbeing of people at large. These powers have deviated from their normal course, lost their essential traits and degraded to the lowest level, which is quite visible from the sorry state of affairs across the world.The power of religion which was meant to show human beings the righteous path which is necessary to maintain social harmony has today become a perpetrator of conflict. It's evident from the facts that religion has failed to uphold moral values in society which can be seen in the form of ever-increasing molestation and sexual assault cases at homes, workplaces, public places and even at schools and colleges that are considered temples of learning.The historic Nirbhaya case is still very fresh in the minds of people who were shattered to see the height of barbarism to which a human can go. Today the power of politics is also in a state of crisis. No government anywhere in the world can claim that they are free from corruption. Laws that are made for the benefit of the common public are turning out to be mere eyewash. People in power go scot-free despite breaking several laws, whereas a common man keeps paying penalties on various occasions for not abiding by the law.On one side governments talk of clean fuels & make pollution checks mandatory, and on the other side, they continue to add a greater number of vehicles to roads each year to please the automotive sector. So, instead of reducing vehicular traffic by introducing greater modes of public transport, the government is making more and more cars accessible to the public at cheap rates. Is this right? Science, the third key power that runs the world, emerged as a result of man's search for a better life. It harnessed natural resources to channel them into means useful for human consumption. However, today the scenario is such that the energy tapped from nature has gone out of human control.The use of science in violating the laws of nature has become the root cause of environmental imbalance leading to a rise in natural calamities which is evident by the recent report by the UN Panel on Climate Change making it crystal clear that large-scale global warming has triggered the melting of polar ice caps which is the biggest danger facing humankind. Modern scientific advancement that was meant to help humans live a better life has led to a proliferation of weapons of mass destruction, endangering global peace and harmony. So, in short, we can say that three powers governing the world have gone haywire & they are steering us to mass destruction. But, what's more surprising is that despite ample knowledge of this phenomenon, nobody seems inclined to save the situation. Hence it won't be exaggerating to say that we have surely come to the point of no return, because with scarcity of non-renewable natural resources, spread of diseases, population explosion, social chaos and nuclear threat accompanied by natural disasters, the world scenario looks utterly scary. Under such darkness, the common man is bound to look UP to seek Almighty Supreme's help as the last resort to safety. Just imagine, when the world reaches its highest peak of unrest, it will be a sight that only a few of us would be able to bear because the kind of destruction that the world has prepared for is bound to shake the conscience of the most stone-hearted and guilty. Perhaps this impending destruction and clearing of human conscience is like a silver lining in the dark cloud which is perhaps the only way to the golden morning that we human souls have been endlessly waiting for. Remember !! Many hidden truths are often unobserved, not invisible.

# Imbuing warrior ethos through strength

In Narendra Modi's cabinet, Defence Minister Rajnath Singh enjoys the optics of seniority, but not necessarily the authority that should come with it In Prime Minister Narendra Modi's cabinet, Defence Minister Rajnath Singh is de jure numero uno. He sits next to him at meetings and in Parliament and like most another minister, regularly invokes Modi's greatness and vision. The optics of seniority are excellent. So is his pedigree. He is a Thakur, dyed-in-the-wool Sanghi and twice President of BJP. His political graph starts as Education Minister to UP, CM Kalyan Singh. As Education Minister in 1992, his signal achievement was ending a regional malaise – copying in exams, sometimes with a knife dug into the desk.Like infiltrators across LoC, invigilators feared to cross the red line. He had an ordinance passed making copying a non-bailable offence – the onus of proving oneself innocent was on the accused. Fourteen and 15-year-olds were sent to jail on charges of copying. The pass percentage in the UP high school board examination for Class X in 1991 was 58.03. In 1992, after the anti-copying law was put in place, it slipped to 14.7. He lost the 1993 assembly elections. A great believer in astrology Singh was ambitious and usually took his cue from RSS leadership. He rose to become chief minister of UP, the second Thakur to do so. As president of BJP, he was asked to inform seven times MP, former Finance, Defence and Foreign Minister Jaswant Singh that he was no longer a member of the BJP (expelled). Jaswant had written the offending book - Jinnah -India Partition and Independence.Following a stint as Home Minister, he became defence minister after Modi had shuffled around Arun Jaitley, Nirmala Sitharaman and Manohar Parrikar as defence minister. Last month at the Republic Day NCC rally he revealed he was in NCC and a physics teacher. His fondness for Dabang – strength and power – is well known but his association with the redoubtable Raja Bhaiyya of Kunda, famous for rearing crocodiles in his pond – is less known.In the Westminster Parliame ntary system cabinet ministers are selected by the PM and have to be elected either directly or indirectly. But they are not grilled for confirmation as ministers by select committees as in the US presidential system.Otherwise, few would clear the viva, especially for the Defence Minister. Last week former Fox News commentator, Pete Hegseth former Army National Guard who was President Trump's most endangered cabinet choice went through hell before the Senate Armed Services Committee for his confirmation. Poor Pete! he was facing multiple allegations of abuse including sex and alcohol.He pledged to never drink alcohol if confirmed. Professionally he was well prepared, answering accurate questions on military equipment like the size of a 9mm bullet and the number of rounds in a carbine magazine. He told his examiners he would restore 'warrior ethos' in the armed services. Americans have much to worry about as the Chinese are catching up in technology, military and economic prowess. Singh has no similar worries. India has abandoned any catch-



up with China, its main enemy. It hopes to make up the deterrent and capability gap through diplomacy as was evident from the meagre defence allocations (1.9 per cent of GDP) in last week's budget.After inflation and foreign exchange fluctuations, modernisation funds have decreased. In a tweet, Singh described the budget as 'wonderful' and congratulated Sitharaman for fulfilling the resolve of PM Modi for Viksit Bharat. No defence minister, service chief or CDS has ever put his job on the line, asking for additional funds. Recently a French CDS did so. He had to resign when the Euro 1bn extra that he demanded was not provided. Later, President Macron reinstated him along with Euro 1bn.For the last few years, Sitharaman has ceased mentioning defence allocation in budget presentations. The armed forces are expected to employ force multipliers like invoking Chanakya, imbibing ancient military craft and becoming contemporary through the fusion of past, present and future, as reflected by the new painting on this theme that replaced the once-in-1000-year surrender ceremony painting in the Army Chief's annexe. For all his virtues – injecting Hindutva in a hitherto secular armed force, venerating weapons with religious symbols and motivating triservice warriors by pledging mooh tod jawab, Singh has ceded his area of responsibility to PMO and NSA. Former Defence Minister AK Antony in contrast was the Rock of Gibraltar, never letting the NSA or even the PM bypass him.So little reform got done. Singh is an affable team player guided occasionally by a Defence Advisor, a retired Lt General. Recently at a function of the Directorate of Civilian Personnel of Naval Head Quarters, he eulogised the 'civilian in armed forces': "you are civilian before you join service; in some ways, you're civilian even while you serve; and civilian even after you have retired. Your families are also civilians". No mention of veterans! I envy Singh for his immaculately starched white kurta and flowing dhoti which reminds me of my era of razor-sharp starched olive greens.Last month, Singh went to Madhya Pradesh accompanied by Army Chief Gen Dwivedi. At Ujjain they prayed at the Maha Kaal temple, Dwivedi kitted like Singh. Later Singh visited military institutions in Mhow. At the Army War College, he began reading his speech: "COAS, Gen Umeshji Dwivedi; Commandant Armed … .pause….kaun sa hai…?" someone prompted "War". Pause…someone repeated "War". "Yeah. War College, Lt Gen JS Shahi…" Singh might infuse warrior ethos in the armed forces but as an aspiring politician, will remain the bridesmaid, never the bride.










# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌లో బిగ్ షాక్.. ఇక ఇదే ఫైనల్!



..మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో.. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా బరిలోకి దిగనుంది. అయితే గతేడాది టీ20 వరల్డ్ కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రోహిత్ గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ ఇలాంటి సంచలన నిర్ణయమే తీసుకుంటాడని తెలుస్తోంది. ఎందుకంటే టీమిండియా భవిష్యత్ సారథ్యంతో పాటు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సీజన్, 2027 వన్డే వరల్డ్ కప్ కోసం జట్టును సిద్ధం చేసేందుకు బీసీసీఐ సమయాత్తమవుతోంది. ఇందుకోసం.. రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికలపై స్పష్టత ఇవ్వాలని బీసీసీఐ అతడిని అడిగినట్లు సమాచారం.వాస్తవానికి ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ జరిగే సమయంలోనే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. మరి కొంత కాలం కెప్టెన్ గా, ప్లేయర్ గా సాగుతానని, ఆ తర్వాత భవిష్యత్ నిర్ణయం గురించి చెబుతానని.. రోహిత్ బీసీసీఐకి చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఈ విషయమై నిర్ణయం తీసుకోబోతున్నాడని సమాచారం అందింది.ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తే.. అతడి స్థానంలో రెండు ఫార్మాట్లకు (వన్డే, టెస్ట్) సారథులను నియమించాలి. టెస్టులకు బుమ్రా, పంత్, యశస్వి జైస్వాల్ పేర్లను పరిశీలిస్తుండగా... వన్డేలకు గిల్, పంత్ పేరును పరిశీలిస్తున్నారట."గత సెలక్షన్ కమిటీ మీటింగ్ లో రోహిత్ శర్మతో సెలక్టర్లు, బోర్డు సభ్యులు చర్చలు జరిపారు. అప్పుడు అతడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్ ప్రణాళికలను ఎంటనేది చెప్పడానికి కాస్త సమయం కావాలని అడిగాడు. నెక్ట్స్ డబ్ల్యూటీసీ సైకిల్ తో పాటు వన్డే వరల్డ్ కప్ కోసం మేనేజ్‌మెంట్ కొన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీని కోసం ప్రతి ఒక్కరితో చర్చలు జరిపి, వారి అభిప్రాయలను తెలుసుకుని.. ఈ ప్రక్రియను సుజావుగా సాగేలా చూడాలనేదే బోర్డు ఉద్దేశ్యం. కెప్టెన్సీ విషయానికొస్తే.. బుమ్రాకు పగ్గాలు అప్పజెప్పడం డౌటే. ఎందుకంటే నిలకడగా ఉండే ప్లేయర్ వైపే మేనేజ్ మెంట్ మొగ్గు చూపేందుకు ఆలోచిస్తోంది. గిల్ పేరును పరిశీలించారు కానీ.. టెస్టులో అతడి ప్రదర్శన యావరేజ్ గా ఉంది. రిషభ్ పంత్ కూడా బలమైన అభ్యర్థి. అతడితో పాటు యశస్వి పేరును కూడా పరిశీలిస్తున్నారు." అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు.

# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్.. ఇక ఎవడ్రా ఆపేది!



అఫ్గానిస్థాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా భారత్ తో పాటు తెలుగు రాష్ట్రాల్లో కాస్త ఎక్కువగానే అతడిని అభిమానిస్తారు. అయితే తాజాగా అతడు ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించాడు.ప్రస్తుతం దక్షిణాఫ్రికా వేదికగా %జూు%20 లీగ్ జరుగుతోంది. ఈ లీగ్ లో ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు రషీద్ ఖాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా పార్ల్ రాయల్స్ - ఎంఐ కేప్‌టౌన్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసిన రషీద్ ఖాన్.. తద్వారా టీ20ల్లో అంతర్జాతీయ మ్యాచులు, లీగ్‌లు కలిపి 633 వికెట్ల మార్క్ ను టచ్ చేశాడు. ఇందులో జాతీయ జట్టు తరఫున 161 వికెట్లు పడగొట్టాడు.472 వికెట్లు దేశవాళీతో పాటు వివిధ లీగుల్లో తీశాడు. మొత్తంగా 461 మ్యాచుల్లో 18.08 సగటుతో ఈ సరికొత్త మార్క్ ను టచ్ చేశాడు. అంతకుముందు విండీస్ మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 631 వికెట్లు తీసి రికార్డు నమోదు చేశాడు. 582 మ్యాచుల్లో 24.40 సగటుతో ఈ ఘనత సాధించాడు."10 ఏళ్ల ముందు ఇలాంటి అరుదైన రికార్డును అందుకుంటానని అస్సలు ఊహించలేదు. అగ్రస్థానంలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. టీ20ల్లో డ్వేన్ బ్రావో బెస్ట్ బౌలర్. ఇప్పుడు అతడిని అధిగమించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఇకపై కూడా ఇలానే మంచి ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తాను" అని రషీద్ పేర్కొన్నాడు. ఇక రషీద్.. ఐపీఎల్ లో ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున చాలా కాలం పాటు ప్రాతినిధ్యం వహించాడు.

# రాధే శ్యామ్ సినిమా వల్లే ఆ అవకాశమొచ్చింది: పూజా హెగ్డే

నాలుగేళ్ల ముందు వరకు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డ గత రెండేళ్లుగా వరుస ఫ్లాపులతో సతమతమవుతుంది. బాలీవుడ్ లో సెటిల్ అవుదామనుకుని తెలుగులో వచ్చిన ఆఫర్లను కొన్ని కాదనుకోవడం, తర్వాత తను నటించిన సినిమాలు ఫ్లాప్ అవడంతో అమ్మడికి తెలుగులో అవకాశాలు రావడం తగ్గిపోయాయి.రీసెంట్ గా బాలీవుడ్ సినిమా దేవాతో ప్రేక్షకుల్ని పలకరించిన పూజా ఆ సినిమాతో మరో ఫ్లాపును మూటగట్టుకుంది. ఇదిలా ఉంటే అమ్మడు తమిళంలో స్టార్ హీరో సూర్య సరసన రెట్రో సినిమాలో ఛాన్స్ అందుకున్న విషయం తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తి చేసుకుంది.సౌత్ లో అవకాశాలు లేని టైమ్ లో వచ్చిన రెట్రో ఛాన్స్ ను గట్టిగా వాడుకోవాలని పూజా ఈ సినిమా కోసం చాలా కష్టపడుతుంది. ఓ రకంగా చెప్పాలంటే ఇలాంటి టైమ్ లో పూజా సూర్య సరసన అవకాశం అందుకోవడమంటే అదృష్టమనే చెప్పాలి. అయితే ఈ అదృష్టం తనకెలా దక్కిందో పూజా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.రెట్రోలో తనకు ఛాన్స్ రావడం గురించి మాట్లాడుతూ ఈ అవకాశం రావడానికి కారణం రాధే శ్యామ్ సినిమా అని చెప్పింది పూజా. రాధే శ్యామ్ సినిమాలో తన ఎమోషనల్ సీన్స్ చూసి డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమా కోసం తనను ఎంపిక చేశారని తెలిపింది. రెట్రోలో తన పాత్ర చాలా భిన్నంగా ఉంటుందని, ఇందులో కూడా చాలా ఎమోషనల్ సీన్స్ ఉన్నాయని పూజా ఈ సందర్భంగా వెల్లడించింది.దీంతో పాటూ విజయ్ తో కలిసి చేస్తున్న సినిమా గురించి కూడా పూజా మాట్లాడింది. జన నాయకుడు సినిమాలో తాను కూడా భాగమవడం ఎంతో సంతోషంగా ఉందని, విజయ్ ఆఖరి సినిమా అనగానే ఏమీ ఆలోచించకుండా వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నట్టు పూజా వెల్లడించింది. అయితే గతంలో వీరిద్దరూ కలిసి బీస్ట్ అనే సినిమాలో నటించిన విషయం తెలిసిందే. బీస్ట్ కూడా ఫ్లాప్ గానే నిలిచింది. ఇప్పుడు కోలీవుడ్ లో చేస్తున్న ఈ రెండు సినిమాలతో అయినా పూజా హిట్ ట్రాక్ ఎక్కుతుందేమో చూడాలి.





# సంయుక్త డివోషనల్ మోడ్..!

మలయాళంలో సినిమాలు చేస్తూ తన ప్రతిభ చాటుతూ వస్తున్న సంయుక్త తెలుగులో భీమ్లా నాయక్ సినిమాతో తొలి ఛాన్స్ అందుకుంది. ఆ సినిమా రిలీజ్ అయ్యాక అమ్మడికి వరుస సినిమా ఛాన్స్ లు వచ్చాయి. విరూపాక్ష, సార్ సినిమాలు సక్సెస్ అవ్వడంతో అమ్మడు ఇక దూసుకెళ్తుందని అనుకోగా డెవిల్ ఫ్లాప్ తో డీలా పడింది. నెక్ట్స్ సినిమాల అవకాశాలు కూడా మందగించాయి. ఐతే ఈమధ్యనే అఖండ 2లో అమ్మడు ఛాన్స్ దక్కించుకుంది. బాలకృష్ణతో సినిమా అంటే ఆ రేంజ్ వేరేలా ఉంటుంది. సో అఖండ 2 సంయుక్తకి కచ్చితంగా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు.ఈ సినిమాతో పాటు నిఖిల్ తో స్వయంభు సినిమా కూడా చేస్తుంది అమ్మడు. స్వయంభు కోసం హార్స్ రైడింగ్ కూడా నేర్చుకుంటుంది సంయుక్త. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రయాగ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి అక్కడ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేసింది సంయుక్త. మహా కుంభమేళాకి వెళ్లిన సంయుక్త అక్కడ ఫోటోని షేర్ చేస్తూ గంగానదిలో పవిత్ర స్నానం ఎప్పటికీ ఉత్సాహాన్ని ఇస్తుంది.. జీవితం యొక్క విశాలత కళ్లారా చూసినప్పుడే దాని అర్థాన్ని మరింత తెలుసుకోగలం అని రాసుకొచ్చింది.తనకు ఇచ్చిన పాత్రలో ది బెస్ట్ ఇస్తూ సంయుక్త సత్తా చాటుతూ వస్తుంది. టాలీవుడ్ ఎంట్రీ తర్వాత తన పంథా మార్చేయాలని ఫిక్స్ అయ్యింది సంయుక్త. ఇక్కడ గ్లామర్ పరంగా కూడా ఛాన్స్ లు కొట్టేయాలని చూస్తుంది అమ్మడు. అందుకే సినిమాల్లో అవకాశం ఉన్నా లేకపోయినా ఫోటో షూట్స్ రూపంలో స్కిన్ షో చేస్తుంది. యువ హీరోలతో పాటు సీనియర్ స్టార్స్ కి అమ్మడు హీరోయిన్ గా చేస్తూ వస్తుంది.తెలుగుతో పాటు సంయుక్తకి తమిళ ఆఫర్లు వస్తున్నట్టు తెలుస్తుంది. ఐతే సంయుక్త మాత్రం తెలుగు సినిమాలు చేయడానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఐతే అమ్మడు చేసిన సినిమాలు కమర్షియల్ హిట్లు కొడుతున్నా కూడా పర్సనల్ గా తన క్రేజ్ పెంచుకోవడంలో వెనకపడింది సంయుక్త. అందుకే ఇక టాప్ గేర్ మార్చి సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యింది. సంయుక్త ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాలు కూడా ఆమెకు మంచి పేరు తెచ్చేలా ఉన్నాయి.

# ఈసారికి ఆ హీరో 'ఘాజీ'తోనే ఉత్తమం!



మ్యాచో స్టార్ గోపీచంద్ కి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. గ్యాప్ లేకుండా సినిమాలైతే చేస్తున్నాడు గానీ ఫలితాలు మాత్రం ఆశించిన విధంగా రావడం లేదు. ఇంకా చెప్పాలంటే 'లౌక్యం' తర్వాత రిలీజ్ అయిన చిత్రాల్లో కొన్ని యావరేజ్ గా ఆడినవే తప్ప బ్లాక్ బస్టర్ అయింది లేదు. 'గౌతమ్ నంద', 'ఆరడుగుల బుల్లెట్', 'పక్కా కమర్శియల్' లాంటి సినిమాలు యావరేజ్ గా ఆడాయి. మిగతా చిత్రాలేవి ఆశించిన ఫలితాలు సాధించలేదు.ఇటీవలే 'విశ్వం' సినిమా రిలీజ్ అయినా ఆ సినిమా ఫలితం నిరుత్సాహ పరిచింది. ఆ తర్వాత మళ్లీ గోపీచంద్ ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించలేదు. అయితే ఘాజీ ఫేం సంకల్ప్ రెడ్డితో ఓ ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తున్నట్లు ఇటీవల వార్తలొచ్చాయి. అలాగే మాస్ డైరెక్టర్ గా గుర్తింపు దక్కించుకున్న సంపత్ నందితోనూ చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం జరిగింది. గతంతో ఇద్దరి కాంబినేషన్ లో 'గౌతమ్ నంద', 'సిటీ మార్' లాంటి చిత్రాలొచ్చాయి.ఇవి సోసోగా ఆడిన సినిమాలు. ఈ నేపథ్యంలో మూడవ సారి జత కడతారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో గోపీచంద్ ముందుగా ఏ డైరెక్టర్ తో సినిమా చేస్తాడు అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రయోగానికి పిలుపునిస్తాడా? సేఫ్ జోన్ చిత్రానికి ఛాన్స్ ఇస్తాడా? అన్నది చూడాలి. గోపీచంద్ అభిమానులైతే? సంకల్ప్ రెడ్డితో ఓ చిత్రం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకూ గోపీచంద్ వెండి తెరపై ప్రయోగాలు చేసింది లేదు.వైవిధ్యమైన పాత్రలు పోషించింది లేదు. రొటీన్ మాస్ సినిమాలు చేసుకుంటూ వెళ్లాడు. సంపత్ నంది నుంచి కొత్త కంటెంట్ ఆశించడం అన్నది కష్టమే. ఇప్పటి వరకూ అతడు తెరకెక్కించిన చిత్రాలన్నీ రొటీన్ కంటెట్ తో రిలీజ్ అయినవే. ఇప్పుడు సినిమా ట్రెండ్ కూడా మారింది. కొత్త కంటెంట్ కి ప్రేక్షకులు పెద్ద పీట వేస్తున్నారు. 'ఘాజీ' తర్వాత సంకల్ప్ రెడ్డి 'అంతరిక్షం' తెరకెక్కించాడు. ఇది కమర్శియల్ గా వర్కౌట్ కాలేదు కానీ విమర్శకుల ప్రశంస లందుకున్న చిత్రంగా నిలిచింది. ఈ నేపథ్యంలో గోపీచంద్ ఈసారికి 'ఘాజీ'కి ఛాన్స్ ఇస్తేనే బాగుంటుందన్నది మెజార్టీ వర్గం భావిస్తోంది. మరి బంతి గోపీచంద్ కోర్టులోనే ఉంది. ఛాన్స్ ఎవరికిస్తారో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM